


# రాజాం శిష్టకరణం

సమాచార పత్రిక

రాజాం, 2021 ఏప్రెల్ 25, ఆదివారం, సంపుటి 1 - సంచిక 4 - పేజీలు 4. వెల: ఉచితం ఎడిటర్ : ఉరిటి శశిభూషణ్ రావు




# దివికేగిన దిగ్గజం



## ఆరిన ఆశాజ్యోతి

## కన్ను మూసిన భూషణుడు

## పెద్ద దిక్కును కోల్పోయిన శిష్టకరణాలు



రాజాం : శిష్ట కరణాల ఆశాజ్యోతి అదిరిపోయింది. మానవతా మూర్తి మాయమయ్యారు. పేదవారి నోరు మూగ బోయింది. అభిమానుల కన్నీరు సముద్రాలై ఉప్పొంగితోంది. దేశం వ్యాప్తంగా ఉన్న శిష్ట కరణాలు అవాక్కయ్యారు. విశాఖ సాగర కెరటాలు ఉలిక్కి పడ్డాయి. ఈ క్షణం వరకు మనతో కలసి మెలసి ఉన్న మహానుభావులు రెపటినుంచి కనిపించరనే చేదు నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. భారత దేశ శిష్ట కారణాల సంఘ అధ్యక్షులుగా ఉన్న పదవీకాలంలో ఆ కులానికి దశ దిశ తీర్చిదిద్దిన మహానుభావులు శ్రీ కె.ఎల్.ఎన్. భూషణ రావు గారు శనివారం సాయంత్రం విశాఖపట్నంలో హస్తమయ్యారని దేశవ్యాప్తంగా దావాలంగా వ్యాపించింది. కరోనా కారణంగా ఏ ప్రాంతం వారు ఆ ప్రాంతంలోనే ఉండిపోయి నివాళ్లు అర్పిస్తున్నారు. స్వర్గీయ భూషణ రావు గారు శిష్ట కరణ కొర్పొరేషన్ చైర్మన్ శ్రీమతి అనూషా పట్నాయక్ కు స్వయానా పెద్దనాన్న కావడం, అదేవిధంగా శిష్ట కరణ సంఘ నాయకులు, ప్రముఖ న్యాయవాది, చైర్మన్ అనూష పట్నాయక్ తండ్రి ఎస్.ఎన్. కె. మహంతి గారికి స్వయాన అన్నయ్య కావడం విశేషం. స్వర్గీయ భూషణ రావు గారు మృతి చెందారని రాజాం సంఘ నాయకులు రాజాం అప్పలనరసయ్య (తాతయ్యలు) గారు రాజాం ప్రాంతానికి వర్తమానం అందించారు. దీంతో రాజాం శాస్విత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాన్ గారు ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిష్ట కరణ కార్పొరేషన్ డైరెక్టర్ లు శ్రీ ఉరిటి అప్పారావు గారు , శ్రీమతి వాండ్రంగి అరుణ కుమారి , రాజాం సంఘ అధ్యక్షులు ఉరిటి శశిభూషణ్ రావు , కార్యదర్శి లోచర్ల గణపతి , ఉపాధ్యక్షులు, అమృతకళసం కన్వీనర్ శ్రీ పక్కి నాగేంద్ర , పిఆర్ఒ ఎపి శ్రీను , ఉపాధ్యక్షులు ఉరిటి జగదీష్, కళ్లేపల్లి శ్రీనివాసరావు, సంఘ నాయకులు రాజాం అప్పలనరసయ్య , బలివాడ శ్రీను, గౌరవ అధ్యక్షులు బలివాడ వెంకట సూర్యనారాయణ, కొర్లాం సత్యారావు, డి.ఆర్ కిషోర్, సహాయ కార్యదర్శిలు వి. రాజశేఖర్, డి.జి.ప్రసాద్, న్యాయసలహాదారులు కె. కొండలరావు, ఆర్ఇసిహెచ్ జయదేవ్, ఎ.సత్యనారాయణ, యువజనవిభాగ అద్యక్షులు వప్పంగి నాగేంద్ర, కార్యదర్శి పక్కి రమేష్ పట్నాయిక్, కె. మధుసూధనరావు, కుప్పిలి రమేష్, ఉద్దవోలు రాజేష్ ఇతర పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భూషణ రావు గారు మృతి చెందడంతో శిష్టకరణాలు పెద్ద దిక్కు కొల్పోయారని ఆవేదన చెందారు. దేశ వ్యాప్తంగా శిష్టకరణాలను ఓ తాటిమీదకు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. శిష్టకరణాలను బిసీ జాబితాలోకి తీసుకు వచ్చే ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఒబిసి సాధనకు కృషి చేస్తున్న సమయంలో తుది శ్వాస విడవడం శిష్టకరణాలకు కోలుకోని దెబ్బ తగిలిందన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అదే విధంగా భూషణరావు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు.

# కరోనాతో అల్లాడుతున్న కరణాలు

## సాయం కోసం ఎదురు చూపులు

రాజాం : శిష్ట కరణాలకు కరోనా కలకలం సృష్టిస్తోంది. రాజాం ప్రాంతంలో ఓ ప్రక్క లాక్ డౌన్ విధించారు. కూళి దొరికితేనేగాని కుండాడని పరిస్థితితో కొంతమంది శిష్టకరణాలు జీవనం సాగిస్తున్నారు. ప్రతీ రోజు ఉదయాన్నే లేచి భార్యా ఒక చోటకు, పిల్లలు మరో చోటకు భర్త ఇంకో చోటకు వెళ్లి కూళి చేస్తేనే గాని ఆ కుటుంబ గడవని స్థితి. హోటళ్లు లోను, కర్మాగారాల్లోను, చేతి వృత్తి వనుల్లోను, తినుబండారాలు తయారీ కేంద్రాల్లోను, కిరాణా షాపుల్లోను, బట్టల షాపుల్లోను పనిచేసి జీవనం సాగించే వారు రాజాం ప్రాంతంలో ఎందరో ఉన్నారు. రాజాం ప్రాంతంలో ఇటీవల కాలం నుంచి కరోనా కేసులు అధికంగా ఉండడంతో అధికారులు రాజాంలో మధ్యాహ్నం నుంచి లాక్ డౌన్ విధించారు. వ్యాపార కేంద్రాలన్నీ ఒక పూట మాత్రమే తీసి ఉంచడంతో వ్యాపారాలు జరగడంలేదని కొంతమంది వ్యాపారులు ఏకంగా తమ వ్యాపార కేంద్రాలను మూసివేశారు. దీంతో రోజువారీ కూళీల బ్రతుకులు అగమ్యగోచరంగా మారింది. దీంతో కొన్ని కుటుంబాల్లో ఆకలి కేకలు మొదలయ్యాయి. గత ఏడాది ఈ పరిస్థితిని గమనించిన రాజాం శిష్టకరణ సంక్షేమ సంఘం లాక్ డౌన్ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రాజాం సంఘానికి చెందిన 56 మందికి ఒక్కొక్కరికీ రూ. 510 విలువ చేసే కిట్‌లు పంపిణీ చేసారు. దీంతో ఆ కుటుంబాలవారికి ఊరట కలిగినట్లైయింది. ఈ ఏదాది కూడా కిట్‌లు పంపిణీ చేసి తమ సమస్యను పరిష్కరించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. గత ఏడాది అందించిన నిత్యవసర వస్తువుల్లో పంచదార , కందిపప్పు , ఉల్లిపాయలు, చింతపండు, టీ పొడి , కారం, బంగాళాదుంపలు, ఆవాలు ,దనియాలు, మినప పప్పు, ఆయిల్ ఇతరత్రా ఇంటికి అవసరమైనవి అందించారు. దాతలే ఇందుకోసం సాయంగా రూ. 29,500 అందించారు.